క్లుప్తంగా

నేడు గడప గడపకు..

కేవీబీపురం: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం మండలంలోని రాజులకండ్రిగ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య తెలిపారు. ఉదయం 9గంటలకు సచివాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన అనంతరం గడప గడపలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆలయానికి సౌండ్ సిస్టమ్ వితరణ



సౌండ్ సిస్టమ్‌ను వితరణచేస్తున్న దాత చెంచు రమణయ్య

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన నీలకంఠేశ్వరస్వామి ఆలయానికి మంగళవారం పట్టణానికి చెందిన చెంచు రమణయ్య రూ.18 వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వీటిని స్వీకరించి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు ఏఈ మురళి, పట్టణ ప్రముఖులు వెంకటరమణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ప్రమాద బీమా సాయం అందజేత



రూ.10 వేలు అందజేస్తున్న నేతలు

సత్యవేడు: మండలంలోని శిరుణంబూదూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన మణివన్నన్(37) కుటుంబీకులకు వైఎస్సార్ ప్రమాద బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు అందజేశారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యూ. ప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్ నితిన్, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజి రెడ్డి, సర్పంచ్ జానకి, ఎంపీటీసీ సుధాకర్‌తో కలిసి ఆయన బాధిత కుటుంబీకులకు నగదు అందజేశారు. నేతలు రంజిత్, సుబ్రమణ్యం పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నివాళులు అర్పిస్తున్న మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: మండలంలోని పుల్లారెడ్డికండ్రిగ ఎస్టీ కాలనీకి చెందిన భాస్కర్ కుమారుడు వెంకటేష్ ఆదివారం అకస్మాత్తుగా మృతి చెందాడు. భాస్కర్‌ది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కాపుగున్నేరి సొసైటీ బ్యాంకు చైర్మన్ చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ద్వారా రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బరత్నమ్మ, ఎంపీటీసీ శాంతి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

నగదు అందజేత



నగదు అందజేస్తున్న జమేదారు సుధాకర్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అజ్ఞాత భక్తులు పోగొట్టుకున్న నగదును జమేదారు సుధాకర్ ఎస్పీఎఫ్ సిబ్బందికి అందజేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం దర్శనానికి వచ్చిన భక్తులు రూ.4 వేలు నగదు పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న జమేదారు సుధాకర్ నగదును గుర్తించి ఆ సొమ్మును ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ మురళికి అందజేశారు. ఆయన నిజాయితీని పలువురు అధికారులు ప్రశంసించారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న న్యాయవాదులు

శ్రీకాళహస్తి: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయవాదులు అన్నారు. శ్రీకాళహస్తి సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని సబ్‌జైల్‌లో ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. వసతి గదులు, భోజనశాల, పరిసరాలను వారు పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు ఏవైనా ఉంటే అర్జీ రూపంలోఇస్తే తక్షణమే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, రమేష్‌బాబు, అరుణ్, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమం

- వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చాం
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి కర్పూర హారతులు పడుతున్న మహిళలు

రేణిగుంట: నవరత్న పథకాల ద్వారా నిరుపేదల ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. గ్రామంలో మౌలిక వసతులను గురించి స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేస్తామన్నారు. ఎవరైనా అర్హులై ఉండి సాంకేతిక కారణాల చేత పథకాల లబ్ధి అందకుంటే వారి ఫిర్యాదులను ప్రత్యేకంగా స్వీకరించి 'ప్రజాదర్బారు' కార్యక్రమం ద్వారా సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఇంటా నవరత్నాలు ద్వారా వ్యక్తిగతంగా ఒక్కొక్క పేద కుటుంబానికి మూడేళ్లలో సగటున రూ.4లక్షలు నుంచి రూ.8 లక్షల వరకు అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగనన్న గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలో 98 శాతం హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు 400 హామీలిచ్చి మేనిఫెస్టో విడుదల చేసి ఏ ఒక్కటీ నెరవేర్చలేదని గుర్తు చేశారు. మళ్లీ 2024లో జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించడానికి రాష్ట్రంలో పేదలు, అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, తారకరామానగర్ ఇన్‌చార్జ్ మన్యం శ్రీనివాసులు రెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, యోగేశ్వరరెడ్డి, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ కన్నయ్య, కృష్ణమూర్తి, వెంకటయ్య, సుబ్బారెడ్డి, రాజేష్, రమేష్, రమణ, కాలేషా, అమ్ములమ్మ, తులసి, షాహిద, విజయలక్ష్మి, శోభ, రవీంద్ర, సుబ్రమణ్యం, పీడీ బాబు, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ కాలనీని అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం కేటాయించిన కాలనీని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో గృహాలు ఏర్పాటు చేసుకుని కనీస వసతులు కల్పించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆయన స్వయంగా అక్కడికి వెళ్లారు. నాయీ బ్రాహ్మణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాయీ బ్రాహ్మణులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలందరికి ఇంటి స్థలాల ఇచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీహరి, కంఠా ఉదయ్‌కుమార్, శ్రీనివాసులు, నారాయణ, చంద్ర, కిషోర్, శ్రీనివాసులు, వెంకటేష్, హరి, సురేష్, తహసీల్దారు, కమిషనర్, విద్యుత్, పోలీస్‌శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లస్టర్ ఏర్పాటుతో నేతన్నకు మేలు



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ జ్యోతి

నారాయణవనం: నైపుణ్యతను పెంచుకుంటూ క్లస్టర్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేత కార్మికులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవడంతో అధిక లాభాలను పెంచుకునే అవకాశం ఉందని డీఆర్‌డీఏ పీడీ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం పాలమంగళంలో క్లస్టర్ ఏర్పాటులో భాగంగా చేనేత కార్మికుల వ్యక్తిగత ధ్రువపత్రాలను పరిశీలన క్యాంపును నిర్వహించారు. క్యాంపులో పీడీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతకతో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రూపులుగా ఏర్పడ్డ నేత కార్మికులకు పెట్టుబడులకు, యంత్రాలకు 90 శాతం నిధులను సమకూర్చితే, లబ్ధిదారులు 10 శాతం నిధులతో నూలును కొనుగోలు చేసి నాణ్యమైన వస్త్రాలను తయారు చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఉత్పత్తులను విక్రయించుకోవడానికి స్టాల్స్‌ను ప్రోత్సహిస్తామని అన్నారు. ఇదివరకే నమోదు చేసుకున్న 350 మంది నేత కార్మికుల వ్యక్తిగత ధ్రువపత్రాలను పరిశీలించారు. స్ఫూర్తి ప్రాజెక్ట్ పరిశీలకులు కుమార్, సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్, ఎల్‌ఏ ఆదినారాయణ, ఏపీఎం మమత, సర్పంచ్‌లు సాయిరవి, ప్రేమలత పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యపై దృష్టి సారించాలి





పుస్తకాలను అందుకున్న విద్యార్థులతో ఎంపీడీఓ, ఎంఈఓ, మాట్లాడుతున్న ఎంఈఓ రవీంద్రనాథ్

సత్యవేడు: గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల విద్యపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని, వంద శాతం ఫలితాలు సాధించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ కోరారు. మంగళవారం బాలుర గురుకుల పాఠశాలను ఎంఈఓ కే. రవితో కలిసి ఎంపీడీఓ పరిశీలించారు. అంతకుముందు ఎంపీడీఓను ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. పాఠశాలలకు అందజేసిన సెమిస్టర్-2 పుస్తకాలను ఎంపీడీఓ, ఎంఈఓ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులుతో కలిసి విద్యార్థులకు అందజేశారు. పాఠశాల తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పరిశీలించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపల్ కే.మాధవి, నాగరాజు, సురేష్‌కుమార్, నాగార్జున, భువనేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలకు పదును పెట్టండి

బుచ్చినాయుడుకండ్రిగ: తరగతి గదిలో విద్యార్థులకు సృజనాత్మకంగా బోధన చేస్తూ, వారి సామర్థ్యాలకు పదును పెట్టాలని ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం తెలిపారు. సబ్జెక్టుల వారీగా నెలనెలా జరిగే శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో గల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తెలుగు బోధించే టీచర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు యువశ్రీ పురుషోత్తం, శ్రీనివాసులు, శిరోమణి, సుబ్బారావు, ఆనంద్, మునస్వామి, ప్రసాదరావు, సరళ, రాధ, చెంగాళమ్మ, జలజ, వేదవతి, మునీశ్వరి, సీఆర్‌పీ ప్రసూన పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న మల్లికార్జునగౌడ్

శ్రీకాళహస్తి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని సచివాలయాల కన్వీనర్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని 32, 33వ వార్డు పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి ప్రభుత్వం ఈ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. దీని ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను అందించి సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిమ్మయ్య, నాయకులు రవి, జయకృష్ణ, చెంగమ్మ, సాధన మున్నా రాయల్, సామిరెడ్డి భరత్‌రెడ్డి, ప్రసాద్ మేసీ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధన చేయండి



మాట్లాడుతున్న ఎంఈఓ దయాకర్

ఏర్పేడు: ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సాంకేతికతతో విద్యార్థులకు మెరుగైన బోధన చేపట్టాలని ఎంఈఓ-2 దయాకర్ అన్నారు. మంగళవారం ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పఠనా ఆసక్తిని పెంపొందించాలని సూచించారు. ఉత్తమ బోధన జరిగినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన నూతన విద్యావిధానంలో విద్యార్థులు పాఠాలను సులభంగా అర్థం చేసుకోగలరని అన్నారు. నూతన సాంకేతికతతో విద్యాబోధన చేసేందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి సమావేశాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిర్మల్‌కుమార్, ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పురోహిత బ్రహ్మయజ్ఞం

రేణిగుంట: స్థానిక బిస్మిల్లానగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో పురోహిత, స్మార్త విద్వాన్ మహాసభ, బ్రహ్మయజ్ఞం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. పురోహిత స్మార్త పరీక్షల అవగాహన సదస్సు, విద్వాన్ మహాసభ పరీక్షలు, అన్నమయ్య కీర్తనలు, సుందరకాండ పారాయణం, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు సినీనటులు సుమన్, సప్తగిరి హాజరయ్యారు. రాజరాజేశ్వరి ఆలయ జ్ఞానపీఠం పీఠాధిపతి మూర్తిస్వామిని ఆహ్వానించి శాలువతో సత్కరించి దీవెనలు అందించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాధర శాస్త్రి ఆధ్వర్యంలో వందలాది మంది పురోహితులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం ఈ కార్యక్రమాలు ముగియనున్నాయి.

ఆర్‌అండ్‌బీ రోడ్డు పరిశీలన



డీఈ నాగమల్లెయ్యకు అర్జీ ఇస్తున్న సర్పంచ్ మోహన్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆ శాఖ డీఈ నాగమల్లెయ్య మంగళవారం పరిశీలించారు. అంజిమేడు పొలిమేరలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద సుమారు 150 మీటర్ల మేరకు లోతట్టుగా ఉండడంతో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వర్షాకాలం నీళ్లు నిలుస్తుండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుసార్లు రోడ్డు ఎత్తును పెంచాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కన్నలి మోహన్‌రెడ్డి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంతో సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులు ఫోన్ ద్వారా ఆర్‌అండ్‌బీ ఈఈ సుధాకర్‌రెడ్డికి సూచించారు. ఈఈ ఆదేశాల మేరకు డీఈ నాగమల్లెయ్య అంజిమేడుకు వెళ్లి ఆర్‌అండ్‌బీ రోడ్డును పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ ఉమాదేవి

రేణిగుంట: వ్యక్తిత్వ వికాసం ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు రాణించి పురోభివృద్ధి సాధిస్తారని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ ఉమాదేవి అన్నారు. రేణిగుంట వెలుగు కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా సంఘాల మహిళలకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో కూడా మహిళలు రాణించవచ్చన్నారు. అందుబాటులో ఉన్న వనరులను ఉత్పాదకతగా మార్చి ఆదాయం పొందవచ్చన్నారు. సమాజంలో విలువలతో కూడిన జీవన శైలిని అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నరసింహులు, సీసీలు , సిబ్బంది పాల్గొన్నారు.

వర్షంతో వేరుశనగ రైతులకు నష్టం



తడిసిన వేరుశనగ పంటను ఒబ్బిడి చేసున్న రైతులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం రోజంతా భారీ వర్షం కురిసింది. వర్షంతో వేరుశనగ రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలో 45 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కనమనంబేడు, కుక్కంబాకం, నెలవాయి, పీవీకండ్రిగ, ఆలత్తూరు, బుచ్చినాయుడుకండ్రిగ, పెద్దపాలేడు, గాజులపెళ్లూరు, పల్లమాల, పార్లపల్లి గ్రామాల్లో 150 ఎకరాల్లోని వేరుశనగ పంట వర్షానికి తడిచి దెబ్బతింది. చేతికి అందివచ్చిన వేరుశనగ పంట దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వేరుశనగ కాయలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. దీంతో తడిచిన వేరుశనగకాయలను ఆరబెట్టుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కమనీయం.. కల్యాణం



సారెను తీసుకెళ్తున్న మహిళలు

పిచ్చాటూరు: స్థానిక ధర్మరాజు తిరునాళ్లలో భాగంగా 5వ రోజు మంగళవారం సాయంత్రం ద్రౌపది, అర్జునుల కల్యాణం కమనీయంగా జరిగింది. అంతకుముందు ఉదయం ద్రౌపదీ అమ్మవారి ఊరేగింపు జరిగింది. సాయంత్రం 6 గంటలకు స్థానిక వీరబ్రంహ్మంగారి ఆలయం నుంచి ధర్మరాజు ఆలయం వరకు మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి సారెతో పాటు ద్రౌపది అమ్మవారిని పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం అర్జునుడు, ద్రౌపది కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వివాహ అనంతరం ఆలయ ప్రాంగణంలో బాణసంచా ఆకట్టుకుంది. రాత్రి అర్జునుడు, ద్రౌపది ఉత్సవమూర్తులను అలంకరించి పట్టణ వీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి పర్యవేక్షించారు.

జగనన్న సురక్ష పేదలకు ఓ వరం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



పార్లపల్లిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పార్లపల్లిలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపునకు ఆయన హాజరై దరఖాస్తుదారులకు వివిధ రకాల ధ్రువీకరణపత్రాలను అందజేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వెంకటస్వామి, వరలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నేతలు నిరంజన్‌రెడ్డి, చలపతి, మోహన్, మణినాయుడు, సంజీవయ్య, తహసీల్దార్ భార్గవి, ఎంపీడీఓ నరసింహారావు, ఎస్‌ఐ మంజునాథరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన

సత్యవేడు: సత్యవేడు, శిరుణంబూదూరు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సత్యవేడులో 390, శిరుణంబూదూరులో 439 మందికి ఎంపీపీ వి. ప్రతిమ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్‌రెడ్డి సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, వ్యవసాయ మండల సలహా సంఘం అధ్యక్షుడు కే. శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు ఎం. సుధాకర్, శరవణన్, సర్పంచులు పి. మంజుల, జి. జానకి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ ముని రవికుమార్ పాల్గొన్నారు.

వెంగళత్తూరులో 936 సర్టిఫికెట్లు పంపిణీ

పిచ్చాటూరు: మండలంలోని వెంగళత్తూరు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని లబ్ధిదారులకు 936 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామం మీదుగా నడుస్తున్న ఆర్‌టీసీ బస్సును పునరుద్ధరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌టీసీ అధికారులతో మాట్లాడి బస్సు పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్ రావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, సర్పంచ్ అన్నాదురై, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, సింగిల్ విండో మాజీ చైర్మన్ శేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, అన్నాదొరై, సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, నేతలు చలపతిరాజు, మోహన్, చెంగల్రాయ రెడ్డి, విశ్వనాధం, శేఖర్ పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం సచివాలయ-1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 193 సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ పద్మజ తెలిపారు. తహసీల్దార్ ప్రసన్నకుమార్, సర్పంచ్ సుధ, సింగిల్ విండో చేర్మన్ అపరంజిరాజు, రైతు సలహా మండలి చైర్మన్ చిన్నదొరై, పళ్లికొండేశ్వరాలయ బోర్డు సభ్యులు ఆనంద్, నేతలు మహేష్ రెడ్డి, శ్యామ్, ఉదయ్‌కుమార్ రెడ్డి, డానియేల్ పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమం అందించడం బాధ్యత

నారాయణవనం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మనమందరిదని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం ఉదయం సముదాయం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణపత్రాలను అందజేశారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి , సర్పంచ్‌లు సుబ్రమణ్యంరెడ్డి, ధర్మలింగం, ఎంపీటీసీ పొన్నుస్వామి, మండల పార్టీ కన్వీనర్ సౌరకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీడీవో గుణశేఖర్, తహసీల్దార్ ప్రమీల, నేతలు సుదర్శన రెడ్డి, అన్నాదొరై, గోపాల్, హేమచంద్రారెడ్డి, నాథమునిరెడ్డి, పాల్గొన్నారు.

కేవీబీపురం మండలంలో

కేవీబీపురం: ఎగువపూడి గ్రామం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 860మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. నేతలు నందకుమార్, లాలుబాబుయాదవ్, పూడి మణి, శాస్త్రి రాజు, హరిబాబు, రామారావు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన

వరదయ్యపాళెం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే పాలన అందిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. వరదయ్యపాళెం సచివాలయం-1లో జగనన్న సురక్ష సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై 498 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతన్న నేస్తం అందుకున్న చేనేత కార్మికులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, వైస్ ఎంపీపీ పద్మావతి, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, సర్పంచ్ జ్యోతి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, దేవాంగ సంఘం అధ్యక్షుడు పృథ్వీ రవి, ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, తహసీల్దార్ గౌరిశంకరరావు, ఈఓపీఆర్డీ బసిరెడ్డి, ఎస్‌ఐ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

కొండుగారి శ్రీరామమూర్తికి నివాళి



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని భేరివారి మండపం వద్ద మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు కొండుగారి శ్రీరామమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి విచ్చేసి కొండూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొండుగారి శ్రీరామమూర్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందరికీ ఆత్మీయుడిగా ఉన్న వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కృష్ణకుమార్, విజయ్, రాజు, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు పగడాల రాజు, శరవణ, కృష్ణమూర్తి, యతిరాజులు, మురళి, వెంకటేష్‌బాబు, హరి, మున్నా, జయశ్యామ్, పాండు, ఉదయ్‌కుమార్, జయరామయ్య, నరసింహులు, కుమార్, హరినాయుడు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్

నారాయణవనం: ఏఐఎస్ఎఫ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా మంగళవారం నారాయణవనంలోని ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ మండల విభాగం నాయకులు రవితేజ, దిలీప్, అఖిల్, సాయి, సందీప్, లారెన్స్ ఆకాష్ నారాయణవనంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూయించి, విద్యార్థులను బయటకు పంపివేశారు.

'ఆ భూమిపై అన్ని హక్కులు మావే'



సమావేశంలో మాట్లాడుతున్న పరమేశ్వరి

శ్రీకాళహస్తి: మండలంలోని నారాయణపురం పంచాయతీ గుంటకిందపల్లి రెవెన్యూ దాఖలా సర్వే నంబరు 8/1లో ఉన్న 2.95 ఎకరాలు, 8/3లో ఉన్న 2.98 ఎకరాల భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని టీఎంవీకండ్రిగకు చెందిన వెడూరు పరమేశ్వరి తెలిపారు. మంగళవారం ఆమె తన భర్త వెంకటేష్ ఆచారితో కలిసి నిర్వహించిన శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వివాదాస్పదంగా మారిన గుంటకిందపల్లి భూములపై తమ వద్ద ఉన్న ఆధారాలను మీడియాకు చూపించారు. తమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు భరోసా ఫలాలు అందుతున్నాయని చెప్పారు. తాను ఎస్సీ కులానికి చెందిన మహిళనని, అయితే తాను వెంకటేష్ ఆచారిని కులాంతర వివాహం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. బతుకుదెరువు కోసం టీఎంవీ కండ్రిగ యానాదికాలనీలో ఉంటున్నామని, 2007లో తాము గురవారెడ్డి దగ్గర నుంచి ఆ భూమిని కొన్నామని తెలిపారు. అప్పటి నుంచి భూమిలో పంటలు వేస్తున్నామని, తమ పొలంలో బోరు సౌకర్యం కూడా ఉందన్నారు. తాము సాగు చేస్తున్నాం గనుకే రెవెన్యూ అధికారులు గురవారెడ్డి కుటుంబీకుల పేరు మీద ఉన్న భూములను తన పేరుమీద బదలాయించారని ఆమె వివరించారు. అయితే గుంటకిందపల్లికి చెందిన కొందరు దళితులు దొంగ పట్టాలు సృష్టించుకుని, తమపై విష ప్రచారం చేస్తున్నారని వాపోయారు. వారి వద్ద ఆ భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఉన్నా న్యాయపరంగా తేల్చుకోవాలని సూచించారు.